

తెలుగు దిన పత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
## నిజామాబాద్
శుక్రవారం 01 మార్చి 2024 పేజీలు 8

ప్రతి అక్షరం - ప్రజల కోసం
ప్రజాజ్యోతి
తెలుగు దినపత్రిక
జర్నలిస్టులు కావలెను
మీకు "రాసే దమ్ముందా...? అయితే రండి...
ఎవరికి కొమ్ముకాయకుండా నిజాన్ని నిర్భయంగా వార్తలు రాసే దమ్ముందా..? అయితే రండీ కలిసి పనిచేద్దాం.16 ఏళ్లుగా నిరంతరంగా ప్రజల గొంతుకై నడుస్తున్న "ప్రజాజ్యోతి" దిన ప్రతిక కుటుంబంలో పనిచేద్దాం ఎలాంటి టార్గెట్లు, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా జర్నలిస్టుగా వెలుగొందుదాం.
✣ డిజిటల్ మిడియాలో ఎప్పటికప్పడు వార్తలను ప్రజల ముందు ఉంచుతుదాం.
✣ నిజామాబాద్ ఉమ్మడి జల్లా ప్రత్యేకం 12 పేజీలతో మీ ముందుకు వస్తుంది.
నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాలోని అన్ని డివిజన్ స్థాయి, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాన్సువాడ, జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గ (ఆర్.సి) స్థాయి రిపోర్టర్లు కావలెను.
నిజామాబాద్ సిటి, నిజామాబాద్ కలెక్టరేట్, నిజామాబాద్ క్రైం, నిజామాబాద్ రూరల్, మోపాల్, ఇందల్‌వాయి, జక్రాన్‌పల్లి, వేల్పూర్, కమ్మర్‌పల్లి, ఏర్గట్ల, ముప్కాల్, మెండోరా, ఆర్మూర్ టౌన్, ఆర్మూర్ రూరల్, నవీపేట్, బోధన్ టౌన్, బోధన్ రూరల్, సాలూరా, వర్ని, పోతంగల్, మోస్రా, చందూర్ మండలాల్లో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను. వారి వారి అర్హతుల,అవగాహనను బట్టి గౌరవ వేతనం ఇవ్వబడును.
www.prajajyothinews.com www.epaperprajajyothinews.com
సంప్రదించవలసిన నెంబర్లు : ఎడ్ల సంజీవ్ బ్యూరో ఇంచార్జ్
నిజామాబాద్ ఉమ్మడి జిల్లా. సెల్: 9059330305

# కాంగ్రెస్ పార్టీ దేశాన్ని సర్వనాశనం చేసింది

### బిజెపి విజయసంకల్పయాత్ర ముగింపు సభలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ





**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 29:** కాంగ్రెస్ పార్టీ దేశాన్ని సర్వనాశనం చేసిందని, విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల వెనుకబాటుకు కారణమైందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆరోపించారు. అన్నదాతలను విమాన ఇంధన దాతలుగా మార్చి, వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతున్న ఘనత ప్రధాని మోడీకి దక్కిందని ఆయన వెల్లడించారు. నగరంలోని ఓల్డ్ కలెక్టరేట్ గ్రౌండ్ లో బిజెపి విజయసంకల్పయాత్ర ముగింపు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర రోడ్లు, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనకు ఆ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ పీఎం గ్రామీణ సడక్ యోజన రూపు దాల్చడంలో ఆయన పాత్రను వివరించారు. మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్పేయి సూచనలతో కేవలం నాలుగు నెలల్లో ఈ పథకానికి రూపకల్పన చేశామని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో దేశంలో పాఠశాలలు ఆసుపత్రులు రోడ్లు అధ్వాన్నంగా మారాయని, రైతులు అధోగతి పాలయ్యారని విమర్శించారు. పండించిన పంటలకు మద్దతు ధరలు ఇవ్వకపోవడంతో అనేకమంది ఆత్మహత్యల బారిన పడ్డారని అన్నారు. ప్రధానిగా మోడీ బాధ్యతలు స్వీకరించాక వ్యవసాయ రంగంలో సమూల మార్పులు తీసుకు వచ్చారని అన్నారు. అన్నదాతలు కాస్త విద్యుత్ దాతలుగా, ఆ తర్వాత విటమిన్ దాతలుగా, అంతకుమించి విమాన ఇంధన దాతలుగా మారారని వివరించారు. దేశంలో విటమిన్ కొరత తీర్చేందుకు రైతులు 1500 టన్నుల విటమిన్ లు అందుబాటులోకి తీసుకువచ్చారని చెప్పారు. 7600 టన్నుల బయో విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారని తెలిపారు. జాతీయ రహదారులతో పాటు గ్రామీణ రోడ్లను అభివృద్ధి చేశామని పేర్కొన్నారు. రైతులను ప్రోత్సహించడంతో నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుందని, పట్టణ

## ఘనంగా శ్రీ లక్ష్మీ గణపతి విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు...



**రుద్రూర్, ఫిబ్రవరి 29 (ప్రజా జ్యోతి):** రుద్రూర్ మండల కేంద్రంలోని అంగడి బజార్ లో నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మి గణపతి ఆలయంలో గత మూడు రోజుల నుండి లక్ష్మీ గణపతి విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి.గురువారం మాజీ స్పీకర్, బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఆలయం వద్ద ధ్వజ స్థంభం, నంది విగ్రహాలను ప్రతిష్టించారు. హెూమాలు, అభిషేకాలు నిర్వహించి పూజలు చేపట్టారు. అనంతరం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బద్దం సంజీవ్ రెడ్డి, బీఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పత్తి లక్ష్మణ్, మాజీ విండో చైర్మన్ పత్తి రాము, ఆలయ కమిటీ నిర్వాహకులు, సభ్యులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి గడ్కరీకి స్వాగతం పలికిన కలెక్టర్, సీ.పీ





## ఇంటర్ పరీక్షా కేంద్రాలను సందర్శించిన అడిషనల్ కలెక్టర్ జిల్లా ఇంటర్ విద్యాధికారి, పరీక్షల నియంత్రణ కమిటీ అధికారులు



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 29:** ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పరీక్షలు గురువారం ప్రారంభం అయ్యాయి. జిల్లా అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ గురువారం నిజామాబాద్ పట్టణంలోని నిర్మల హృదయ జూనియర్ కళాశాల, సి. ఎస్. ఐ. జూనియర్ కళాశాల లను సందర్శిం చారు. జిల్లా ఇంటర్ విద్య అధికారి రఘురాజ్ మాక్లూర్ ప్రభుత్వ జూనీయర్ కళాశాల, దాస్ నగర్ లోనీ మహాత్మా జ్యోతిబా పులే బీ. సీ. జూనియర్ కళాశాల, వుమెన్స్ జూని యర్ కళాశాల లను తనిఖీ చేశారు. అలాగే పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు రవికుమార్ బోధన్ లోని మధు మలంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో, మరో 4 ప్రైవేట్ కళాశాల లను తనిఖీ చేశారు. అలాగే హై పవర్ కమిటి డాక్టర్ చిరంజీవి ఆధ్వర్యంలో 5 కళాశాలలను తనిఖీ చేశారు. అలాగే పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు రజియుద్దిన్ ఆస్లామ్, దేవరాం లు 10 కళాశాలలను తనిఖీ చేశారు. అలాగే ఫ్లైయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు 28 కలాశాలలను తనిఖీలు నిర్వ హించారు. మొత్తం 16,961 మంది రెండవ సంవ త్సరం విద్యార్థులకు గాను 723 మంది గైర్హాజరు కాగా 16,238 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అయ్యారు. జిల్లా ఇంటర్ విద్యా అధికారి మాట్లాడుతూ ఇంటర్ పరీక్షల నిర్వహణ లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షల నిర్వహణ కమిటీ, హై పవర్ కమిటీ ఆధ్వర్యంలో సమన్వయం చేస్తున్నామన్నారు.

## హెూరా హెూరీగా కొనసాగుతున్న క్రికెట్ మెన్ టోర్నమెంట్స్

**తెలంగాణ యూనివర్సిటీ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 29:**





తెలంగాణ యూనివర్సిటీ ఇంటర్ కాలేజీ క్రికెట్ మెన్ టోర్నమెంట్ హెూరా హెూరీగా కొనసాగుతుంది. నాల్గవ రోజు మొదటి మ్యాచ్ వర్సిటీ పి. జి. టిమ్ తో తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ టీం తలపడగ 12 ఓవర్లలో 104 పరుగులు సాధించి వర్సిటీ పి జి టీం గెలుపొందింది. రెండవ మ్యాచ్ మొదటి సెమీ ఫైనల్ గిరిరాజ్ డిగ్రీ కళాశాల మరియు కేర్ డిగ్రీ కళాశాల తలపడగా 15

# కాంగ్రెస్ పార్టీ దేశాన్ని సర్వనాశనం చేసింది

(మొదటిపేజీ తరువాయి..)
ప్రాంతాలకు తరలిన యువకులు గ్రామాల బాట పట్టాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన వెల్లడించారు. ప్రస్తుతం ప్రపంచంలో ఆర్గానిక్ పసుపు నకు అధిక డిమాండ్ ఉందని రైతులు ఈ తరహా పసుపు పండించేందుకు కృషి చేయాలని సూచించారు. ఇంగోలి మార్కెట్ పసుపు నకు ప్రసిద్ధిగాంచిందని అక్కడ డ్రై పోర్టు ఏర్పాటు చేసి విదేశాలకు పసుపు ఎగుమతి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే అన్ని వ్యవస్థలు నాశనం అవుతాయని ప్రజలు ఆలోచన చేసి మరోసారి మోడీకి అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, ఎంపీ అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్య నారాయణ గుప్తా, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెద్దోళ్ల గంగారెడ్డి పల్లె గంగారెడ్డి, లక్ష్మీనారాయణ, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ న్యాలం రాజు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి తో పాటు కార్పొరేటర్లు, భాజపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి గడ్కరీకి స్వాగతం పలికిన కలెక్టర్, సీ.పీ

(మొదటిపేజీ తరువాయి..)
**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 29:**
నిజామాబాద్ పర్యటనకు విచ్చేసిన కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి జిల్లా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా మంత్రి గురువారం మధ్యాహ్నం 3.50 గంటలకు నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (న్యూ కలెక్టరేట్)కు చేరుకున్నారు. హెలిప్యాడ్ వద్ద నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఎఫ్ఓ వికాస్ మీనా, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి బొకేలు అందించి సాదర స్వాగతం పలికారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ ప్రత్యేక కాన్వాయ్ లో కేంద్ర మంత్రి పాత కలెక్టరేట్ మైదానంలో జరిగే సభలో పాల్గొనేందుకు బయలుదేరి వెళ్లారు.

## హెూరా హెూరీగా కొనసాగుతున్న క్రికెట్ మెన్ టోర్నమెంట్స్

ఓవర్ల లో 145 పరుగులు సాధించి గిరిరాజ్ డిగ్రీ కళాశాల గెలుపొంది ఫైనల్స్ కు చేరుకుందని వర్సిటీ డైరెక్టర్ స్పోర్ట్స్ డా. జి. బాలకిషన్, తెలిపారు. ఈ టోర్నమెంట్ లో ఆర్గనైసింగ్ సెక్రటరీ డా. బి. ఆర్. నేత జూనియర్ అసిస్టెంట్ నరేష్ మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

## నేషలిస్ట్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం చేసిన రాష్ట్ర అధ్యక్షులు సునీల్ జాదవ్



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 29:**
విట్టల్ నాయక్ ఎన్ సి పి జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో మరియు బసరుల సాఫ్ తెలంగాణ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మరియు మహమ్మద్ పాషా స్టేట్ మైనార్టీ ప్రెసిడెంట్ మరియు ముషీరద్ ఖాన్ మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ అత్తరి బేగం స్టేట్ మైనార్టీ మహిళా ప్రెసిడెంట్ ఎండి గౌస్ మైనార్టీ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ షేక్ అబ్దుల్ హలీం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మైనారిటీ కౌసర్ ఫాతిమా మహిళా డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ మసూద్ మైనార్టీ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ నిర్మల్ నసీం ఫాతిమా నిజాంబాద్ టౌన్ మహిళా ప్రెసిడెంట్ గారి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు సునీల్ జాదవ్ నూతనంగా ఎన్సీపీ పార్టీ కార్యాలయం ప్రారంభం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పార్టీ బలోపేతానికి మరియు గడపగడపకు ఎన్సిపి పార్టీ నినాదంతో ముందుకు వెళ్లడం జరిగింది మరియు రాబోయే లోకసభ, మున్సిపల్, అన్ని ఎన్నికల్లో గట్టి పోటీ ఇచ్చేందుకు అభ్యర్థులను ఖరారు చేస్తుందిఅని అన్నారు .



## శ్రీ వేద పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**కోటగిరి, ఫిబ్రవరి 29, ప్రజాజ్యోతి,**
కోటగిరి మండల కేంద్రంలోని శ్రీ వేద పాఠశాలలో గురువారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు కోటగిరి తాసిల్దార్ సునీత సైన్స్ ఫెయిర్ వేడుకలను ప్రారంభించారు విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలను ఆమె తిలకించారు విద్యార్థుల రూపొందించిన డయాలసిస్ కిడ్నీ పని చేయు విధానం మానవ అవయవాలు వాటి పని విధానం ఊపిరితిత్తుల పని చేయు విధానం వ్యవసాయంలో పాత కొత్త తరహా పద్ధతులు మానవ నాడి వ్యవస్థ పని చేయు విధానం కిరణజన్య సంయోగ క్రియ విధానం నీటి వనరులు వాటి ఉత్పత్తి చంద్రయాన్ మూడు ప్రయోగం సీతాకోక చిలుక పరివర్తన విధానం ఆమ్ల వర్షాలు సమాజంలో వృత్తులు వాటి జీవన విధానాలు భూమిని ఎలా కాపాడుకోవడం పప్పు దినుసులు వాటి ఉత్పత్తులు వాల్కనీస్ తెలంగాణలోని పర్యాటక ప్రాంతాలు వాటి ప్రాముఖ్యత జై జవాన్ జై కిసాన్ అష్టాదశ శక్తి పీఠాలు అష్టాదశ పురాణాలు విలువల చిహ్నం అశోక చక్రం నీతి కథలు తెలుగు సంవత్సరాలు జ్యోతిర్లింగాలు వాటి ప్రాముఖ్యత నది దాని జీవన విధానం పొడుపు కథలు ఇలా సుమారు 100 అంశాల పైన విద్యార్థులు ప్రదర్శనలు ఏర్పాటు



చేశారు వాటిని తిలకించిన తాసిల్దార్ సునీత విద్యార్థులను అభినందించారు గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి కార్యక్రమాలను పాఠశాలలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు సైన్స్ పట్ల విద్యార్థులలో అవగాహన పెంచడం కోసం చేస్తున్న కార్యక్రమాలను ప్రశంసించారు చదువుతోపాటు విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ సయ్యద్ హుస్సేన్ పాఠశాల డైరెక్టర్ తేల రవికుమార్ ప్రిన్సిపల్ తెల్ల అక్షర, ఉపాధ్యాయ బృందం నిర్మల, షామిలి, రేష్మ సాయి పవన్ సాయినాథ్, నాగరాజు, రమేష్, భీమ్రావు, చంద్రకళ, సంగీత, అను, సుప్రియ, సంగీత, ప్రవళిక, శ్రీలత, నిషిత, కావ్య, శిరీష, నవనీత, తబాసం, పూజ, మీనా, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి విజయసంకల్ప యాత్రను విజయవంతం చేయండి

### కిసాన్ మోర్చా జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి

**కామారెడ్డి, ఫిబ్రవరి 29, ప్రజా జ్యోతి**
కామారెడ్డి జిల్లా కేంద్రంలో శుక్రవారం జరిగే బిజెపి విజయ సంకల్పయాత్ర లోజిల్లా బిజెపి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు గోల్కొండ శ్రీనివాసరెడ్డి కోరారు.గురువారం భిక్కనూర్ మండల నాయకులు విలేకరులతో మాట్లాడుతూ జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా శుక్రవారం రోజున కామారెడ్డి జిల్లాలో విజయసంకల్ప (బస్సు) యాత్రను నిర్వహిస్తారని ఈ కార్యక్రమాన్ని గర్గుల్ గ్రామం నుండి కామారెడ్డి JPN చౌరస్తా వరకు బైక్ ర్యాలీ అనంతరం JPN చౌరస్తాలో బహిరంగ సమావేశం ఉంటుందని. కామారెడ్డి జిల్లాలో బిజెపి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి గెలిచిన మొదటి బహిరంగ సమావేశాన్ని కామారెడ్డి జిల్లా కార్యకర్తలు ప్రజలు ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని. బిజెపి నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు గోల్కొండ శ్రీనివాస్ రెడ్డి, భిక్కనూర్ మండల ప్రధాన కార్యదర్శి వల్లకొండ రవీందర్ రెడ్డి, భిక్కనూర్ మండలం ఉపాధ్యక్షుడు అరిగే నర్సింలు, భిక్కనూర్ మండల కార్యవర్గ సభ్యులు నాగర్తి నరేందర్ రెడ్డి, భిక్కనూర్ ఉపాధ్యక్షుడు గంధం రాజు,భిక్కనూర్ ఓబిసి మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్ పంపిణీ.



**కోటగిరి, ఫిబ్రవరి 29, ప్రజా జ్యోతి,**
కోటగిరి హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు అభయ హస్తం ఫౌండేషన్ తరపున ఎగ్జామ్ ప్యాడ్స్ లను బుధవారం బర్ల గంగారాం గారి సహకారంతో వారి కుమారుడు బర్ల మధు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాట్లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, మాజీ ఎంపిటిసి సలీం, బర్ల సాయిలు, కుచి శ్రీనివాస్, బర్ల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## మార్చ్ 1నుండి 7వరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ అమలు

### జిల్లా ఎస్పీ సింధు శర్మ

**కామారెడ్డి, ఫిబ్రవరి 29, ప్రజా జ్యోతి,**
కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని ( మార్చ్ 1వ తేది నుండి 07 వ తేదీ వరకు) పాటు జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్.పి. సిహెచ్.సింధు శర్మా ఐ.పి.ఎస్ గురువారం తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు



నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ సింధు శర్మ హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని కోరారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ రుద్రూర్ ఆధ్వర్యంలో శవపేటిక అందజేత....




**రుద్రూర్, ఫిబ్రవరి 29 (ప్రజా జ్యోతి) :** లయన్స్ క్లబ్ ఆఫ్ రుద్రూర్ లయన్ శ్యాంసుందర్ పహడే సహకారంతో రుద్రూర్ మండలంలోని బొప్పాపూర్ విలేజ్ కమిటీ వారికి గురువారం శవపెటికను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సావిత్రి లింగం బాపూజీ మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ రుద్రూర్ వారు మా యొక్క గ్రామానికి ఎన్నో సేవా కార్యక్రమాలను ఇప్పటివరకు అందించారని అన్నారు. ఇప్పుడు మా విలేజ్ కమిటీ కొరకు శవపేటికను అందించడం ఎంతో గర్వకారణమన్నారు. ఇది ఎంతో విలువైన సేవ అని దీనికి సహకరించిన క్లబ్ అధ్యక్షులు లయన్ శ్యాంసుందర్ పహడే, క్లబ్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ విలేజ్ కమిటీ కొరకు సహకరించిన సభ్యులు కుర్మాజీ సాయిలు, నందిగామ కృష్ణ కు కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో లయన్స్ క్లబ్ ఆఫ్ రుద్రూర్ కోశాధికారి లయన్ కేవీ మోహన్, బాపూజీ లింగం, ఎర్రోళ్ల సురేందర్, పట్ల సంతోష్, బుర్కా హన్మాండ్లు, నారోజి లచ్చయ్య, గ్రామ స్పెషల్ ఆఫీసర్ డాII సంతోష్, పట్ల సురేష్, తెలుగాడం దత్తు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వ్యవసాయ డిగ్రీ కళాశాలను మంజూరు చేయడం అభినందనీయం...

*- సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం...*




**రుద్రూర్, ఫిబ్రవరి 29 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండల కేంద్రంలోని అక్బర్ నగర్ గ్రామంలో నూతన వ్యవసాయ డిగ్రీ కళాశాల మంజూరు చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వర్ రావు, బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ వారి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇందూరి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. రానున్న కాలంలో ఇంజనీరింగ్ టెక్నాలజీలో వ్యవసాయంలో కూడా ఆధునిక పద్ధతిలో దిగుబడులు, వ్యవసాయంలో మెలుకువలు సాధించడానికి విశ్వవిద్యాలయాలు చాలా అవరసమన్నారు. కావున స్థానిక విద్యార్థుల ఆకాంక్షను నెరవేరుస్తున్నందుకు రుద్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ తరఫున, తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇందూరి చంద్రశేఖర్, పార్టీ ఉపాధ్యక్షులు నడిపింటి నగేష్, ఎంపిటిసి అనీల్ పటేల్, గౌస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇందూరి కార్తీక్, పార్వతి ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంబాబు, తిగుల్ల గంగామణి వరప్రసాద్, సయ్యద్ ముల్తాని, లాల్ మొహమ్మద్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ సమస్యలను పరిష్కరించాలి రైతులా డిమాండ్

**బోధన్ 29,పిబ్రవరి (ప్రజా జ్యోతి ) :** రైతాంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జాతీయ రైతు సంఘాల సమాఖ్య ఇచ్చిన పిలుపుమేరకు గురువారం బోధన్ ఆర్ డి ఓ కార్యాలయం ఎదుట రైతులు ధర్నా నిర్వహించారు. జాతీయ రైతు సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు సోమశేఖర రావు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు రైతాంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగులో రైతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఎందుకు అవసరమైన సబ్సిడీలు బీమా పథకాలను యంత్రాలను ప్రభుత్వం రైతులకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని కోరారు . పంట నష్టాలు వ్యక్తిగత రైతు యూనిట్లు అంచనా యూనిట్ గా పరిగణించాలని డిమాండ్ చేశారు 30 రోజులలోపు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు నష్ట శాతాన్ని అంచనా వేయడానికి అంచనాలు కమిటీలు వ్యవసాయ శాఖ అధికారులు నియమించాలని కోరారు మూతపడిన చక్రమాగారాలను వెంటనే పునరుద్ధరించాలని కోరారు రైతుల బకాయిలను ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు చెరకు రవాణాపై ఉన్న అంశాలను కూడా



తొలగించాలని కోరారు రైతులను చెల్లించలేక వడ్డీతో రోజురోజుకు వాళ్లు ఊబిలోకి పోతున్నారని వ్యవసాయ రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. జన్యు మార్పిడి విత్తనాల వాడకంపై ఆంక్షలు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. రైతు సహకార సంఘాలకు ఆదాయ పన్ను రాయితీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. జాతీయస్థాయిలో నిర్ధాత సమయంలో పౌర సేవలు పొందే హక్కు చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు నిర్ధారిత సమయంలో సేవలు అందించని అధికారులపై క్రమశిక్షణ ఆఖరియాలు తీసుకునే విధంగా చట్టాలు రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త పల్లి విండో అధ్యక్షుడు సునీల్ కుమార్ రైతులు గంగారం మోతిలాల్ లాలయ్య షరీఫ్ గోవింద్ మాణిక్యం సూర్యకాంత్ తది తరులు పాల్గొన్నరు

# SFI అధ్వర్యంలో టెన్త్ టాలెంట్ టెస్ట్

### *10 వ తరగతి టాలెంట్ టెస్ట్ ప్రశ్న పత్రాలు విడుదల*

### *విద్యార్థుల సుజనాత్మకతను వెలికితీయడం అభినందనియమం*

### *మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ ప్రసన్న మేడం*

**తెలంగాణ యూనివర్సిటీ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 29:** తెలంగాణ యూనివర్సిటీ బయోటెక్నాలజీ ఈ రోజు భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా చొరవ చూపి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం అభినందనీయం అని డాక్టర్ ప్రసన్న గారు కితాబిచ్చారు. అదేవిధంగా విద్యార్థులలో మనోధైర్యం కోల్పోకుండా ,బోర్డ్ ఎగ్జామ్స్ రాసే విద్యార్థుల భయాన్ని పోగొట్టే ఆలోచన చేయడం ఎస్ఎఫ్ఐ యొక్క క్రమశిక్షణకు నిలువుటద్దమని పొగిడారు. మరియు మేము చదువుతున్న కాలం నుండి ఎస్ఎఫ్ఐ పోరాటాలే కాకుండా ఇలాంటి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. విద్యార్థులు చదువును కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి 10/10



సాధించాలనే పట్టుదలతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. చదువు అన్నింటికీ మార్గమని అన్నారు. ఈసందర్భంగా SFI జిల్లా అధ్యక్షులు రాచకొండ విఘ్నేష్ మాట్లాడుతూ ప్రతిభ పరీక్షలు అనేక స్కూల్స్ లో( విక్టరీ, వందేమాతరం, విద్యా, వివేకానంద పాటశాలలో నిర్వహించడం జరుగుతుంది. అదే విధంగా ఏళ్ళాపుడు పోరాటాలే కాకుండా విద్యార్థులలో సృజనాత్మకతను వేలికితీస్తున్న ఏకైక విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ అని కొనియాడారు. మండల కేంద్రంలో దాదాపుగా 300 ల మంది విద్యార్థులు టాలెంట్ టెస్ట్ పాల్గొంటున్నారని అన్నారు. ఈ ప్రతిభ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల యాజమాన్యం మరియు రాష్ట్ర కమిటీ సభ్యురాలు సంధ్య రెడ్డి తెలంగాణ యూనివర్సిటీ అద్యక్షులు ప్రసాద్ నాయకులు , దినేశ్, చిత్రు, పవన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమం

**సిరికొండ, ఫిబ్రవరి 29 (ప్రజా జ్యోతి):**



ఇంపాక్ట్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిరికొండ విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమంను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ట్రైనర్ మొటివషనల్ స్పీకర్ వజ్జ మహేందర్, వజ్జ నవణీతలు విద్యార్థుల కు చదువు యొక్క ఉద్దేశ్యం మరియు జీవిత ఆశయం ఎలా ఉండాలో వివరించారు. అంతేకాకుండా తల్లిదండ్రులను, గురువులను ఎలా గౌరవించాలో తెలియజేసారు. ఈ కార్యక్రమమును విన్న తరువాత విద్యార్థులు తాము రోజూ చేసే తప్పులను సవరించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ కుమార్,ఉపాధ్యాయులు యూసుఫ్ ఖాన్, అన్నపూర్ణ, మోతిలాల్, అబ్బయ్య,రాచర్ల గంగాధర్, జమున తదితరులు పాల్గొన్నారు.

## బంగారు పతకం సాధించిన తెలంగాణ సాఫ్ట్ బాల్ బాలికల జట్టును అభినందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 28:** 41వ జూనియర్ నేషనల్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ సాఫ్ట్ బాల్ బాలికల జట్టు బంగారు పతకం సాధించింది. ఈ నెల 21 నుండి 25 వరకు, బీహార్‌లోని పాట్నాలోని పాట్లీపుత్ర స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో జరిగిన 41వ జూనియర్ నేషనల్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ తెలంగాణ సాఫ్ట్ బాల్ బాలికల జట్టు బంగారు పతకాన్ని సాధించింది. బుధవారం సచివాలయంలో కలిసిన . నిజామాబాద్ జిల్లా క్రీడాకారులు అజ్మీర ఇందు (కెప్టెన్), గోక శ్రావిక, గోక సాత్విక మరియు కేతావత్ సోని.తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని నమ్మి రైతులు కార్మికులు మరోసారి మోసపోవద్దు



**బోధన్ ..పిబ్రవరి 29 (ప్రజా జ్యోతి)** నియాత్ లేని కాంగ్రెస్ పార్టీని నమ్మి రైతులు కార్మికులు మరోసారి మోసపోవద్దని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ అన్నారు ఆయన బోధనలోని నిజాం షుగర్ ఫ్యాక్టరీ ఎదురుగా రైతులతో మాట్లాడా రు మంచి లాభాల్లో నడుస్తున్న ఫ్యాక్టరీని కాంగ్రెస్ హయాంలోనే నష్టాల పాలై అమ్మేసారన్నారు అటువంటి పార్టీ మళ్లీ ఫ్యాక్టరీని తెరిపిస్తుందంటే ఎవరు నమ్మరు అని అన్నారు ఫ్యాక్టరీ మళ్ళీ ప్రభుత్వం లో నడవాలంటే బిజెపితోనే సాధ్యమని దేశవ్యాప్తంగా మూతబడిన 66 ఫ్యాక్టరీలను 95 కోట్లు వెచ్చించి పునర్ ప్రారంభించామని గుర్తు చేశారు ఫ్యాక్టరీ పునర్ ప్రారంభం కావాలంటే బిజెపి ప్రభుత్వం రావాల్సిందేనని బిజెపి మాత్రమే ఫ్యాక్టరీని పునర్ ప్రారంభిస్తుందని అన్నారు పశువు బోర్డు కోసం పసుపు రైతులు ఉద్యమించిన విధంగా ఫ్యాక్టరీ కోసం కార్మికులు రైతులు కూడా ఉద్యమించి కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా రాబోయే ఎంపీ ఎలక్షన్స్ లో నామినేషన్ దాఖలు చేయాలని రైతులను ఉద్దేశించి అన్నారు కవిత రెవంత్ రెడ్డీ లుఇద్దరు మంచి మిత్రులని ఎంపీ అభ్యర్థులను ప్రకటిస్తారని అరవింద్ విమర్శించారు .

## ప్రమాదవశాత్తు వాగులో పడి వ్యక్తి మృతి

**మాక్లూర్,ప్రజాజ్యోతి,ఫిబ్రవరి 29** ప్రమాదవశాత్తు వాగులో జారి పడి వ్యక్తి మృతి చెందడం జరిగింది.మాక్లూర్ ఎస్ఐ కథనం ప్రకారం మండలంలోని వల్లాభాపుర్ గ్రామానికీ చెందిన జాక్కలి గంగారాం(55) కాల కృత్యాలకు వెళ్లి వాగులో జారి పడి మృతి చెందడం జరిగిందని ఎస్ఐ సుధీర్ రావు తెలిపారు.మృతుని శవ పంచనామా చేసి పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

